
**మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే మట్టా.**

అభివృద్ధికి సహకరించి నిధులు ఇవ్వండి...ఎంఎల్ఏ



వివరాలు 7లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 17 సెప్టెంబర్ 2024



# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర నిర్వహణ

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం**

**వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి**

**సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వాహకులు సహకరించాలి**

**గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి**







ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభా యాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి , సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విగ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయని అన్నారు.సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఘనంగా ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కార్మికవర్గ ఐక్యతే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయం**
**ఐక్య కార్మికోద్యమమే సమస్యల పరిష్కారానికి శరణ్యం**
**ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కండి**
**రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి.**






ఖమ్మం, సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి.:ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య కార్మికోద్యమాలే శరణ్యమని, ఆర్టీసీ కార్మికుల సంఘాల ఐక్యతే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు.సోమవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.వి. రామయ్య స్మారక భవనం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సంఘా లలో అనైక్యత లోపించిన నేపథ్యంలో అన్ని సంఘాలను ఐక్యం చేయడమే ధ్యేయంగా "ఐక్యత పోరాటం" నినాదంతో 1979 సెప్టెంబర్ 16 న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందని అన్నారు.అనేక ఐక్య పోరాటాలలో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి పోరాడితేనే కార్మికుల సమస్యలు సాధించు కోవచ్చని,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం,లక్ష్యాలు సాధించిన విజయాలను తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని కనీసం కార్మికుల కష్టాలను తెలుపు కోవడానికి,వారి పక్షాన పని చేసే కార్మిక సంఘాలను లేకుండా చేశారని అందుకనే జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది అని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల గురించి చెప్పిన వెల్ఫేర్ బోర్డుల రద్దు, యూనియన్ల పునరుద్ధరణ,మరీ ముఖ్యంగా ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం తదితర అంశాలలో ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించకపోగా మరలా యాజమాన్యానికి అనుకూలంగా ఉండే వెల్ఫేర్ బోర్డు లను బలోపేతం చేయడం వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం తెలియజేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారాలు సాధించాలంటే రాబోయే రోజుల్లో అన్ని సంఘాలు ఐక్యంగా మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక ఉద్యమాల్లో కార్మిక ఐక్యత కు కారణమైందని మున్ముందు కూడా అందరం కలిసి మన హక్కులను సాధించుకోవడానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ఎస్.రాము, బుడిగం శ్రీను,బి. నాగిరెడ్డి, సీనియర్ నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు, రంగా రామారావు, జే.వెంకటేశ్వర్లు, జి.ప్రభాకర్, వి.రామయ్య, బి.శంకర్, వాసు, ఎం.వెంకటేశ్వర్లు, డీ.కే.మూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.





సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 16: (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని కిష్టారం గ్రామం సమంత క్యాంప్ వై జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి.శ్రీరామ్ (21 సం") యువకుడు మృతి చెందాడు. తాళ్లమడ లోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఖమ్మం నుండి సత్తుపల్లి డిపోకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ స్థలంలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి యువకులు మరణించినప్పటికీ ఈ ప్రాంతంలో ఎటువంటి ప్రమాద సూచికలు డివైడర్ నిర్మాణం ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చేపట్టడం లేదని కుటుంబ సభ్యులు వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి..ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్16 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, మంగళవారం జరిగే ప్రజా పాలన దినోత్సవం వేడుకలను విజయవం తం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ తెలియజే శా రు. ఈ సందర్భంగా ఉదయం 9:30 కు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వేడుకలు ఏర్పా టు చేస్తున్నామని, దీనికి ఎన్. ఎస్.యు.ఐ, ఐ.ఎన్.టి.యు.సి, మహి ళా యూత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ



బోనకల్,సెప్టెం బర్ 16, ప్రజాజ్యోతి: మం డల కేంద్రంలో గల మహా త్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశా లలో సోమవా రం వి ద్యార్థులకు మాజీ రా ష్ట్రపతి మి స్సైల్ మ్యాన్ ఏపిజే అబ్దుల్ కలాం కలలు కన్న అభివృద్ధి చెందిన భారత్ ను నిర్మించేందుకు మేడ్చల్ మాజీ శాసనసభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మరెడ్డి ఆర్థిక సహకారంతో మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్ బాబు, పంజ జైపాల్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు జీవిత లక్ష్యం,విశ్వ నాయకత్వ నైపుణ్యాలు,మానవతా విలువలు,తల్లి తండ్రులు గురువుల గొప్ప తనం,మెమరీ టెక్నిక్స్ వంటి పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నాగేశ్వరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిగుండాలను టూరిజం కేంద్రం గా అభివృద్ధి పరచాలి...

**సిపిఐ జిల్లా కార్యదర్శి: పోటు ప్రసాద్**



పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి: పెను బల్లి మండల పరిధి లో ఉన్న పులిగుండాల ప్రా జెక్ట్ ప్రాంతాన్ని టూరి జం ప్రాంతంగా అభివృద్ధి పరచాలని ఎకో టూరి జం గా మార్చి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభు త్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ బృందం పులిగుండాల ప్రాజెక్ట్ ను సందర్శించారు. పోటు ప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక మంత్రి తో పాటు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క పులిగండాల, కనగిరి అటవీ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేస్తామని అన్నారని అన్నారు. టూరిజంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతం గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశా లు లభిస్తాయని. పరోక్షంగా పలువురికి ఉపాధి లభిస్తుందని అన్నారు. అదేవిధంగా పర్యాటకులు వస్తారని తద్వారా ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా పేరొందుతుందని పోటు ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జమ్ముల జితేందరరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, కొమ్మినేని సుధాకర్, తోట రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, మోహనరావు, పాదిల భాస్కరరావు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి : నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటలకు, కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉ టుందని తెలిపారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలి...!

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విట్టల్ రావు

### మండల కార్యదర్శి: గాయం తిరుపతిరావు




పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి: అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 14వ గ్రామ మహాసభలు భవన పాలెం మండల పాడు గ్రామాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గత పదేళ్లు పైగా వేరు బడిన కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉండలేక కుటుంబ పోషణ భారమై పేదల అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకు ప్రభుత్వం చెప్పిన విధంగా రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ ఒకవైపు రుణమాఫీ రాకపోవడంతో పాటు రైతు భరోసా కూడా అందక అవస్థలు పడుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజులుగా కురిచిన భారీ వర్షాలతో వేసిన పంటలు దెబ్బ తినడంతో రైతులు బాధలు వర్ణాతీతం అన్నారు. దెబ్బతిన్న పంటలకు తగిన పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజల విష జ్వరాల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కనీసం మౌలిక సదుపాయాలు సమకూర్చాలని, గ్రామపంచాయతీలకు అవసరమైన నిధులు కేటాయించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవనపాలెం గ్రామ శాఖ కార్యదర్శిగా దేవర ఆదినారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పాడు గ్రామ శాఖ కార్యదర్శిగా సంబారు రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా నాగా బాలకృష్ణ మరియు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండే సత్యం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, ప్రజా సంఘాల నాయకుడు చిరంజీవి, సభ్యులు కర్రీ కృష్ణయ్య, పదిలం వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, ఈడ ఎంకన్న, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరుపుకోండి.. ఏ.సి.పి రఘు.



సత్తుపల్లి సెప్టెంబర్16 ప్రజా జ్యోతి.: వినాయక పర్వదినం సందర్భంగా ఆదివారం నుండి వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయి అని, వాటిని పరిశీలించేందుకు కల్లూరు ఏ.సి.పి అనిశెట్టి రఘు సోమవారం మండల పరిధిలోని బేతుపల్లి చెరువు, పట్టణంలోని తామరచెరువును సిఐ కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన భక్తితో, వినాయకుని పూజలు అనంతరం నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎటువంటి గొడవలు, అల్లర్లకు, తావివ్వ వద్దు అని, తొందరపడి చెరువులోకి ఎవరూ దిగవద్దని, పటిష్టమైన ఏర్పాటు చేశామని, ఎవరికీ ఏ ఇబ్బంది ఉన్నా అధికారులు అంతా సిద్ధంగా ఉన్నామని, వారిని సంప్రదించాలని కోరారు. శోభాయాత్రలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. సోమ, మంగళ, వారాల్లో జరిగే నిమజ్జనాల కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అలాగే కమిటీ సభ్యులు చూసుకోవాలని అన్నారు. చెరువుల దగ్గర రెస్క్యూ టీం, భారీ క్రేన్లు అందుబాటులో ఉన్నాయని ఎవరు ఇబ్బంది పడవద్దు అన్నారు. ఆయన వెంట సిబ్బంది ప్రకాష్,నరేష్ ,శ్రీను, అనిల్, సింగరేణి అధికారులు ఉన్నారు.

## గణనాధుని నిమజ్జన బ్రహ్మోత్సవం



ఎర్రుపాలెం, సెప్టెంబర్16, ప్రజాజ్యోతి : వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి, పూజ చేసి నిమజ్జనం చేసే ఆచారం 1893లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ప్రారంభించినట్లు గుర్తించబడింది. ఆయన ప్రజలను సమిష్టిగా ఏకీకృతం చేసి, వారి మధ్య ఐక్యతను పెంచడానికి వినాయక పూజలను పెద్ద పండుగగా నిర్వహించాలని ఆలోచించాడు. తిలక్ ప్రారంభించిన ఈ ఆచారం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల మధ్య ఐక్యతను కూర్చడం కోసం ఎంతో కీలకం గా మారింది. వినాయక విగ్రహాలను ఇంటి వద్ద మాత్రమే కాకుండా, బహిరంగ ఏర్పాటు చేసి, ఉత్సవాలు నిర్వహించి, చివరికి నిమజ్జనం చేయడం ఆనవాయితీ అయింది. ఈ విధంగా, గణేశ్ ఉత్సవం ఒక సామూహిక పండుగగా పెరుగుతూ, భారతదేశంలో గొప్ప సంబరంగా మారింది. వినాయక చవితి పండగ సెప్టెంబర్ 7 నుండి వేడుకలు ఘనంగా జరుపుకొని నేడు 11వ రోజు సెప్టెంబర్17 వరకు ఏ వీధి చూసినా వినాయక నిమజ్జనం చేయనున్నారు. భూమి నుంచి కైలాసానికి తిరిగి వెళ్ళడానికి గుర్తుగా వినాయక నిమజ్జనం చేస్తారు. ఇక అందరూ బొజ్జ గణపయ్యకు వీడ్కోలు పలికేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 17న నిమజ్జనానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే గణపతి నిమజ్జనం సమయంలో భక్తులు తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలు కొన్ని ఉన్నాయి. నిమజ్జనం కోసం సమీపంలోని నది, సరస్సు లేదా సముద్రం వంటివి ఎంచుకోవాలి. ఈ లొకేషన్ భక్తులకు అందుబాటులో ఉండటంతో పాటు సురక్షితంగా ఉందో లేదో చూసుకోవాలి.విగ్రహం పూర్తిగా నీట మునిగి ఉండేలా చూసుకోవాలి. నీటిలోకి మెల్లగా దింపాలి. విసిరేయడం వంటివి చేయకూడదు. నిమజ్జనం తర్వాత కాలుష్యాన్ని నివారించడం కోసం పర్యావరణాన్ని కాపాడటం కోసం బయోడిగ్రేడబుల్ మెటీరియల్స్ ఉపయోగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించడం, పర్యావరణ అనుకూల పద్ధతులు ప్రోత్సహించాలి.

## గణనాధుని శోభాయాత్ర ప్రారంభించిన మట్టా.





### వేలంలో లడ్డు పాట దక్కించు చేసుకున్న మునిసిపల్ చైర్మన్.

సత్తుపల్లి సెప్టెంబర్16 ప్రజా జ్యోతి.: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధుని సోమవారం శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని వాసవి క్లబ్,శ్రీ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హారతి ఇచ్చి ప్రారంభించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో ఏర్పాటు చేసిన గణనాధుని శోభాయాత్ర ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని మున్సిపల్ చైర్మన్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు పూజలతో జరుపుకున్న గణనాథుడు ఆశీస్సులు అందరిపై ఉండి, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రశాంత వాతావరణం లో నిదానంగా నిమజ్జనం ముగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, గణేష్, వంగరి రాకేష్ ,కమల్ పాషా లతోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి..

### టీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ పిలుపు.. చీదీ



తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్): లిసమాజంలో క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. కిరణ్ కుమార్ సూచించారు. సోమవారం టిసిసి రాష్ట్రస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు అద్భుత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎండి సుదర్శన్ హాజరయ్యారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ క్రైస్తవులు అనేక సమస్యలతో ఉన్నారని, వారిని ప్రభుత్వాలు గుర్తించి ఆదుకోవాలని కోరారు. పాస్టర్లకు గౌరవ వేతనంతో పాటు క్రైస్తవులకు కళ్యాణ మండపాలు, స్మశానవాటికలు, చర్చిలు, ఆసుపత్రులు తదితర సౌకర్యా లను క ల్పించాలన్నారు. అనంతరం వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి లిసత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు తిమోతి, మహబూబాబాద్ అధ్యక్షులు అబ్రహం, మహిళా అధ్యక్షురాలు జయ పాల్, సెక్రటరీ జాన్ వెస్లీ, ఏసు పాదం, బాలస్వామి, పాల్ సంజీవ రావు, నిరీక్షణ రావు, జార్జ్ ముల్లర్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## జంగాల కాలనీకి సోలార్ వెలుగులు.



సత్తుపల్లి సెప్టెంబర్16 ప్రజా జ్యోతి.: పట్టణంలోని జంగాల కాలనీలో నివాసం ఉంటున్న, సంచార వాసులకు గత 15 సంవత్సరాల నుండి కరెంటు లేకపోవడంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకురాగా, ఆమె ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మూడు సోలార్ లాంప్ లను సోమవారం ఏర్పాటు చేసి జంగాల కాలనీకి వెలుగులు నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, శ్రీను,మారయ్య,శోభనబాబు లు ఉన్నారు.

# బాంబులతో డిజేలతో దద్దరిల్లిన ఖమ్మం




### పోలీస్ ఆదేశాలు బేఖాతర్
### ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులు
### సౌండ్ పొల్యూషన్ తో ప్రజలు నాన ఇక్కట్లు

ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి: గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజె లను ఉపయోగించి రాదని, విగ్రహాల ముందు బాంబులను కాల్చరాదని పోలీస్ అధికారులు ఎన్నిక ఎన్ని రకాలుగా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పట్టించుకున్న నాథుడే లేడు. స్వయాన పోలీసుల ఎదురుగానే డీజే లను ఉపయోగించిన బాంబులు పేల్చిన చేసేది ఏం లేక పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. సోమవారం మధ్యాహ్నం నుండి వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు భారీ ఊరేగింపుతో నిమజ్జనానికి కేటాయించిన ప్రాంతాల వరకు వచ్చి నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఒక్కొక్క వాహనం బయలు దేరినప్పటి నుండి నిమజ్జనం అయ్యే వరకు గంటల తరబడి ప్రయాణం సాగించవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు వేలాది రూపాయల విలువచేసే టపాకాయలను, చిచ్చుబడ్డను, భారీ శబ్దంతో వచ్చే బాంబులను ఉపయోగించి వాటిని రోడ్ల వెంట కాల్చుకుంటూ వెళ్లారు. దీంతోపాటు డీజే లను ఉపయోగించవద్దని ఎంత చెప్పినా వందల సంఖ్యలో డీజేలు అత్యధిక సౌండ్ తో ఉపయోగించడం వల్ల ఖమ్మం మొత్తం సౌండ్ పొల్యూషన్ తో దద్దరిల్లిపోయింది. కొన్నిచోట్ల పోలీసులు అదప దడప నియంత్రించడానికి ప్రయత్నించినప్పటికీ కొందరు నేతల సూచనలతో వాటిని నిలువరించలేక పోయారు. మద్యం దుకాణాలను పూర్తిగా మూసివేసినప్పటికీ ఖమ్మం పట్నంలో కొన్ని వందల సంఖ్యలో బెల్ట్ షాపులు ప్రత్యక్షమయ్యాయి. నిమజ్జనం సమయంలో వందలాది మంది యువకులు మద్యం తాగుతూ కనిపించారు. దీంతో వాహనాల ముందు డిజెల ముందు విచ్చల విడిగా డాన్సులు వేయడం ఈలలు కేరింతలతో నానా హంగామా సృష్టించారు. అయినా దీన్ని నియంత్రించే వారు లేకపోవడం గమనార్హం. ఈ సౌండ్ పొల్యూషన్ బాంబుల మోతతో ఖమ్మం దాదాపు కాలుష్యం కోరల్లో చిక్కుకుని పోయింది. అయినప్పటికీ ఎక్కడ ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సుమారు ముగ్గురు ఏసీపి క్యాడర్ అధికారులు, సిఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుల్లు, హోంగార్డులు తదితరులు వందల సంఖ్యలో పర్యవేక్షణ చేసినప్పటికీ కాలుష్యం కోరల నుండి ప్రజలను కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారు.

# సీతారామ ప్రాజెక్టు కాలువలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 16: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ సమీపంలోని సీతారామ ప్రా జె క్టు కాలువలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. స్థానిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న మడిపల్లి జితేంద్ర సాయి(10సం"), పామర్తి శశాంక్ (10 సం") ఇద్దరు చిన్నారులు స్కూల్ కి సెలవు కావడంతో సీతారామ ప్రాజెక్టును చూడడానికి వెళ్లారు. ఈ క్రమంలో కాలుజారి కాలువలో ప డిపోయారు నీళ్లలో పడ్డ చిన్నారులు మృతి చెంది నీళ్లపై తేలడంతో చూసిన వేరొక బాలుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న జితేంద్ర తండ్రి శ్రీను(లారీ డ్రైవర్), శశాంక్ తండ్రి కిషోర్(ట్రాక్టర్ డ్రైవర్) మరికొంతమంది గ్రామ స్తులతో ఘటనా స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో చిన్నా రులను బయటికి తీశారు. అప్పటికే జితేం ద్ర,శశాంక్ మృతి చెందా రని గమనించిన తల్లిదండ్రులు బోరు న విలపిస్తూ మృతులను ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి దం డ్రులతో పాటు ఇద్దరు చిన్నా రుల మృత్యు వార్త విన్న బుగ్గపాడు గ్రా మస్తులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపు అమ్మకాలను అరికట్టాలి

### సిపిఐ జిల్లా సమితి సభ్యులుతూము రోషన్ కుమార్



బోనకల్,సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి: మండలంలోని 22 గ్రా మాల్లో బెల్ట్ షాపుల ద్వా రా విచ్చలవిడిగా జరు గుతున్న మద్యం అక్రమ అ మ్మకాలను అరికటా ్టలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాష్ భవన్లో విలేకరుల సమావేశం సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం దుకాణ షాపుల నుండి ఒక్కో క్వార్టర్ బాటిల్స్ ను ఎంఆర్పిల కంటే అద నంగా రూ. 20 తీసుకొని పెద్ద సంఖ్యలో బెల్ట్ షాపుల నిర్వాహకులకు అక్రమంగా అమ్మకం చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా గ్రామాల్లో వి చ్చలవిడిగా అమ్మకాలు జరిపి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు గ్రామాల్లో మహిళలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం బాధా కరమన్నారు. అర్ధరాత్రి అయినా,అపరాత్రి అయినా, తెల్లవా రుజా మునా బెల్ట్ షాపులు గ్రామాల్లో సందుగొందులో 24/7 సర్వీసులా అందుబాటులో ఉంచి ప్రజల ఆరోగ్యాలను తూట్లు పొడుస్తున్నా యన్నారు. వీటివల్ల మద్యానికి బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను నివారించవలిసిన అధికారులు బెల్ట్ షా పుల నిర్వాహకుల నుండి నెలవారి మూమూళ్ల మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఏ బెల్ట్ షాపు నుండి మామూల అందలేదో ఆ షాపును టార్గెట్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బెల్ట షాపులను గ్రామాల నుండి తొలగించి ఆరోగ్య పల్లెలుగా మార్చాలని సంబంధిత అధికారులను కోరారు. తొలగించని యెడల రానున్న రోజుల్లో బెల్ట్ షాపులను నిర్మూలించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న గ్రామాల్లో పోరాటం చేస్తామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరు పూర్ణచంద్రరావు,మండల నాయకులు వల్లబోయిన వీరభద్రం తదిత రులు పాల్గొన్నారు.

# రూ.1లక్ష 116 లడ్డుపాట దక్కించుకున్న దాసరి మధుబాబు.



సత్తుపల్లి సెప్టెంబర్16 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుని తొమ్మిది రోజులు పూజలు ముగించుకొని, శోభాయాత్రను దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) మధుబాబు, గ్రామస్తులు శోభాయాత్రను లాంచినంగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు చేసుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించగా, గంగారం గ్రామానికి చెందిన దాసరి మధుమోహన్ రెడ్డి ఒక లక్ష 116 రూపాయలకు దక్కించుకున్నారు. అదేవిధంగా వేరేచోట వేలం పాటను ఏర్పాటు చేయగా లడ్డూను 41,116 రూపాయలకు బత్తుల నారాయణ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలు చేసి అన్నదానాలు ఏర్పాటుచేసి, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని, గణనాథుని ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండి, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



వైరా, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా మండల పరిధి లోని తాటిపూడి గ్రామంలో వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా రామాలయం సెంటర్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. మాజీ సర్పంచ్ పుట్టా పెద్ద భద్రయ్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, బండి గోపాలకృష్ణ, తాతా భాస్కర రావు, తాతా బాబు, తాత నిర్మల, కొండపల్లి కృష్ణ, నల్లమోతు పెద్ద వెంక టేశ్వర్లు సత్యం, సంపసాల శ్రీను తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నీరజా, మాజీ సర్పంచ్ సీతారామిరెడ్డి..



తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్): లితల్లాడ మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గణేశుని ఆశీస్సులతో ప్రజలంం రూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెను మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, బండి బాలసౌరి, కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, బొగ్గుల కృష్ణారెడ్డి, శీలం అంజిరెడ్డి, గుర్రాల రామకృష్ణారెడ్డి, శీలం మల్లారెడ్డి, జంగా కృష్ణారెడ్డి, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, సిలివేరు వేణు, బొగ్గుల కృష్ణారెడ్డి వైయస్, శీలం వెంకటనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి రంగారావుకు నివాళు లర్పించిన జర్నలిస్టులు..



తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ కెవిఎం విద్యాసంస్థల అధినేత స్వర్గీయ కోటగిరి రంగారావు 13వ వర్ధంతి వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ తల్లాడలోని బాలభారతి విద్యాసంస్థల ఆవరణలో ఉన్న రంగారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి తక్కువ ఫీజులతో విద్యనందించిన రంగారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందించిన హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం.





వైరా, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి ): ఇటీవల తుఫాను దాటికి మున్నేరు వరదలతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు మేము సైతం అంటూ హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం ఖమ్మంలో గల పద్మావతి నగర్ లో వారిని పరామర్శించి నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు, బంగాళాదుంపలు, దోసకాయలు, బిస్కెట్ పాకెట్స్ మరియు దుప్పట్లు టవల్స్, చీరెలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సొసైటీ మరియు బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా మాకు తోచిన సహాయాన్ని మీకు అందిస్తున్నామని అన్నారు. కష్ట సమయాల్లో ఒకరికొకరు అండగా ఉండి సహాయం చేసుకోవాలని తద్వారా కష్టం లో ఉన్నవారికి మనోధైర్యం కల్పించిన వారిగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, సంస్థ డైరెక్టర్ ఆదూరి మణి,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేందర్ నాథ్,రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్లుముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమకుమారి, అభి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాలు సేకరించారు.

వైరా, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం మున్నేరు ప్రాంతంలో వరద ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు విరాళాలు సేకరించారు. వచ్చిన విరాళాలతో లక్ష రూపాయల విలువైన నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వరద ముంపు బాధితులకు 200 కిట్లు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్ర మాన్ని మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణు, పాఠశాల కరస్పా ండెంట్ జయప్రకాష్ బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణు మాట్లాడుతూ వరద ముంపు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను పిలుపులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూలు యాజమాన్యం ఇంటిం టికి తిరిగి విరాళాలు సేకరించటం అభినంద నీయమని అన్నారు. వరద ముంపులో నిరాశ్రయులైన ముంపు బాధితులను ప్రతి ఒక్కరూ స్వచ్ఛం దంగా ఆదుకోవాలని కోరారు. స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ మా ట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు నా ఖమ్మం కోసం నేను



అనే నినాదంతో విరాళాలు సేకరించి వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాది నేని సునీత, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల చరిత్ర ఎంత చెప్పినా చిరస్మరణీయం..

## సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ :

తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్): అమరవీరుల త్యాగాలు మరువలేనిది అని సి పి ఐ జిల్లా కార్యదర్శి పోట్టు ప్రసాద్ అన్నారు. తల్లాడ మండల కేంద్రంలో ఈనెల 11 నుంచి 17 తారీకు వరకు తెలం గాణ అమరవీరుల స్మారక స్తూపాల వద్ద వారిని మననం చేసుకోవడంలో భాగంగా సోమవారం మండలంలోని పినపాక గ్రామానికి జాత చేరింది. ఖమ్మం జిల్లా సమితి సభ్యులు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన సభ నిర్వహిం చారు. అనంతరం పోటు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, గ్రామాల విముక్తి కోసం పోరా డినటువంటి కమ్యూనిస్టుల చరిత్ర ఎంత చెప్పినా మరువలేనిదని, ఆ చరిత్ర ఆచారమారమని రాబోయే రోజుల్లో భవిష్యత్ తరాలకు తెలంగాణ



సాయుధ పోరాట యొక్క చరిత్ర తెలియాలని ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా జాతర నిర్వహించా ఎమని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యవర్గ స భ్యులు జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు, శివరామకృష్ణ, ఏనుగు వెంకటే శ్వర్లు, రామాంజనేయులు, ఏపూ రి లతా దేవి, పోటు కళావతి, నరసింహారావు, తాటి వెంకటేశ్వ ర్లు, జిల్లా సమితి సభ్యులు గాద లక్ష్మీనారాయణ, ఏనుగు గాంధీ, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ పాల్గొన్నారు.

# వినాయక లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్న ముస్లిం సోదరులు.





ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి.: ఖమ్మం స్థానిక 33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం ఐక్యత్వాన్ని చాటి చెబుతూ గత మూడు సంవత్సరాల నుండి దేవీ నవరాత్రుల్లో మరియు గణేష్ నవరాత్రుల్లో వేలంపాటలో పాల్గొని పాడుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఈసారి రెండు లడ్డు లను వేలం పాటలో పాడగా మూడవ లడ్డు ను తమ కుమారుడు షేక్.హనీఫ్ అయ్యాన్ పేరు తో లక్కీ డ్రా లో గెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు . ఎల్లవేళలా దేవుని అనుగ్రహం వారిపై ఉండాలని ఆశిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ముస్లిం కుటుంబ సభ్యులు షేక్.లతిఫ్ , ఎస్ కే ఫిరోజ్ , ఎస్ కే యాకూబ్ , జానీ మరియు బాల గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ నిర్వాహకులు మణికంఠ , శ్వేతార్ధ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సుగుణ , శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహం






నిమరజ్జనం ఊరేగింపులో వివిధ వేషధారణతో చిన్నారులు

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి.:ఖమ్మం పార్శిబంధం 21 డివిజన్ లో మట్టి గణేష్ 22వ వార్షికోత్సవం కమిటీ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ మాట్లాడుతూపర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి భాధ్యత . ప్రజలందరూ,, యువకులు అందరూ మట్టి గణపతి ని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి వినాయక చవితి సందర్భంగా ప్రజలకి మట్టి గణపతి . ఆ విగ్నేశ్వరుడు అందరికి ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాధించాలని కోరుతూ మట్టి గణపతి ఉయ్యాల గణపతి పూజా చేయడం జరిగింది . అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట్ , మందనరేష్ , మారం క్రాంతి , ఉదారపు వీరభద్రం , రంగా రామారావు , కమటం శ్రీనివాసరావు , ఉదరాపు ఉపేందర్ , మిరియాల పరుశురాం , దాసరి వంశీ , పిల్లలమర్రి తారక , పిల్లల మర్రి హరికృష్ణ , రంగ సునీల్ , ఉదరపు నగేష్ , పెండెం వెంకటరమణ , కల్లూరి లింగా చారి , ఉదరపు నగేష్ , ఉదారపు సాయి , మాణిక్యాల విప్లవ్ , మాణిక్యాల ఉదయ్ , చెరుకుపల్లి ఉప్పలయ్య , ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .




# గణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో చేసుకోవాలి



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి: గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఇటువంటి అవాంఛనీయ సంఘటనకు అవకాశం ఇవ్వకుండా భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గాంధీ చౌక్ లో జరిగినటు వంటి శ్రీ శ్రీ శ్రీ గణేష్ నిమర్జనం శోభాయాత్ర లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఖమ్మం పట్టణంలో కానీ విని ఎరగని రీతిలో నష్టాన్ని భవిష్యత్తులో ఇటువంటి నష్టాలను రాకుండా గణేశుడు కాపాడాలని ఆయన కోరారు. డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర మేయర్ పునకోల్లు నీరజ, సాదు రమేష్ రెడ్డి , తుపాకుల ఎలగొండ స్వామి , రావూరి సైదుబాబు, కమర్తపు మురళి, పాలపు వెంకటరమణ, బాలగంగాధర్ తిలక్ , తల్లాడ రమేష్, జిల్లా కలెక్టర్ ముజ్మయిల్ ఖాన్, సిపి సునీల్ దత్తు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మేటి శ్రీనివాసశర్మ




ఖమ్మం సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి. :మ్మం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు 'కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ, కామర్స్, ఇంగ్లీష్' బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్లుగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు, సర్టిఫికెట్ కాపీలను జతచేసి సెప్టెంబర్ 17 మంగళవారం ఎస్.బి.సి.ఇ విద్యాసంస్థల క్యాంపస్, కోదాడ క్రాస్ రోడ్-మద్దులపల్లి ప్రాంతంలో ఉన్న గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడే రాత పరీక్ష, డెమోకు హాజరుకావాలని డాక్టర్ శర్మ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్, డెమోలోని మెరిట్ ఆధారంగా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత ఫోన్ నెంబర్ 95154 35518 ను సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.